ఉచిత వైద్య శిబిరం



కీసర: ఈస్ట్ గాంధీనగర్ ఫేస్–2లో ఎస్‌కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు . వైద్య శిబిరంలో ఉచితంగా వివిధ వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మాజీ కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, వైద్యులు డాక్టర్ స్వప్న, శ్వేత, కాలనీవాసులు రాంచంద్రారెడ్డి, సాయి, ఆనందశర్మ, లక్ష్మీనారాయణ, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మర్యాద పూర్వక కలయిక



బీజేపీ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న స్థానిక నేతలు

కీసర: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఎస్.రాంచంద్రరావును ఆదివారం కీసర మండల బీజేపీ అధ్యక్షులు కోల బాలరాజుయాదవ్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, కీసర మండల ప్రధాన కార్యదర్శులు నాగరాజు, నల్ల వెంకట్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం తొలగింపు !



ఘట్‌కేసర్: పట్టణంలో నిర్మిస్తున్న రైల్వే వంతెన పనులకు ఓ విద్యుత్ స్తంభం ఆటంకం కలిగిస్తోంది. దీంతో ఏఈ యశ్వంత్‌కుమార్‌తో కలిసి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావనీజంగయ్య వంతెన నిర్మాణాలకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఆదివారం తొలగింపజేశారు. జంగయ్యయాదవ్, మల్లేష్, దేవేందర్‌ముదిరాజ్, ఆంజనేయులుయాదవ్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, ప్రమోద్, నాగేష్, కమలాకర్, సురేష్ పాల్గొన్నారు.

తైక్వాండో విజేతలకు సత్కారం



విద్యార్థులను సత్కరిస్తున్న చంద్రారెడ్డి

కీసర: ఉత్తరాఖండ్‌లో జరిగిన సబ్ జూనియర్, జూనియర్ నేషనల్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో నాగారంకు చెందిన టైగర్స్ క్లబ్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి ఆదివారం విద్యార్థులను సత్కరించి అభినందించారు. బీజేపీ అధ్యక్షులు నాగరాజు, అకాడమీ వ్యవస్థాపకులు శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

నృత్య అకాడమీ సేవలు ప్రశంసనీయం

రామంతాపూర్ : తెలంగాణ భాష, సాంస్కృతికశాఖ సౌజన్యంతో స్థానిక సాయిస్వరని నృత్య అకాడమీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో నృత్య శిక్షణ పొందిన చిన్నారులకు ఆదివారం కార్పొరేటర్ శ్రీవాణి స్థానిక ఆర్టీసీ కమ్యూనిటీహాల్‌లో బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాయిస్వరిని నృత్య అకాడమీ గత 17 ఏళ్లుగా చిన్నారులకు నృత్యంలో శిక్షణనిచ్చి నృత్యకారులుగా తీర్చిదిద్దడం ప్రశంసనీయమన్నారు. నృత్య అకాడమీ చైర్మన్ హిమతేజ శ్రీనివాస్‌రావు, దయానంద్‌రెడ్డి, ఆనంద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలో తొలి ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి స్వామివారిని వేలాదిగా భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివారెడ్డిగూడ వీరాంజనేయ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం ఆచరించారు. ఆలయ ధర్మకర్తలు రాంరెడ్డి, అంజిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, ఆలయ పూజారి వరదాచార్యులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ సమీపంలో గుంతలమయమైన రోడ్డు





గుంతలు.. చింతలు !

● అధ్వానంగా మేడ్చల్ –శామీర్‌పేట్ రోడ్డు ● మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న ప్రజలు

మేడ్చల్: మేడ్చల్, ఎల్లంపేట్, అలియాబాద్ మున్సిపాలిటీల పరిధిలోని పలు ప్రాంతాలను కలిపే మేడ్చల్– మజీద్‌పూర్ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా మేడ్చల్ చెక్‌పోస్ట్ నుంచి కిష్టాపూర్ వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిందని, మోకాల్లోతు గుంతలతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

అన్నీ పరిశ్రమలే..

మేడ్చల్ చెక్‌పోస్ట్, జాతీయ రహదారి నుంచి ప్రారంభమయ్యే మేడ్చల్–శామీర్‌పేట్ రోడ్డు మేడ్చల్ పారిశ్రామికవాడలోని పలు పరిశ్రమలు, కిష్టాపూర్, పూడూర్, రాజబొల్లారం మజీద్‌పూర్ గ్రామాల మీదుగా వెళ్తూ.. మజీద్‌పూర్ వద్ద రాజీవ్‌రహదారిని కలుపుతున్న ఆర్‌అండ్‌బీ రోడ్డు చెక్‌పోస్ట్ నుంచి కిష్టాపూర్ వరకు అధ్వాన్నంగా మారింది. కిష్టాపూర్ వరకు అన్నీ పరిశ్రమలే ఉన్నాయి.

3 కిలోమీటర్లకు అరగంట ప్రయాణం..

ఈ రోడ్డు కిష్టాపూర్ నుంచి చెక్‌పోస్ట్ వరకు కేవలం 3 కిలోమీటర్లు మాత్రమే ఉంది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనాలకు కనీసం అరగంటకు పైగానే ప్రయాణించాల్సి వస్తోంది.

బీటీ పోయి.. కంకర తేలి..

2 మండలాలను కలిపే ఈ లింకు రోడ్డు గుంతలమయంగా మారి, వాహనదారులకు చుక్కలు చూపుతోంది. బీటీ మొత్తం పోయి, మోకాల్లోతు గుంతలతో కనిపిస్తుంది. చెక్‌పోస్ట్ నుంచి మలుపు వరకు, కిష్టాపూర్ సమీపంలో పూర్తిగా దెబ్బతింది.

దెబ్బతింటున్న వాహనాలు..

గుంతలు ఎక్కువగా ఉండటం, గుంతల లోతు ఎక్కువగా ఉండటంతో ఆ రోడ్డులో ప్రయాణించే వాహనాల స్ప్రింగ్లు విరిగి పోతున్నాయి. భారీ వాహనాలు, కార్లు అనే తేడా లేకుండా వాహనాలు గుంతలలో పడుతుండటంతో కింద ఉన్న వాహనాల పార్ట్‌లు విరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

ప్రమాదాలకు గురౌతున్న ద్విచక్ర వాహనదారులు..

గుంతలు ఎక్కువగా ఉండటంతో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే కార్మికులు, వాహనదారులు ఏదో ఓ చోట పడిపోతున్నారు. లోతు ఎక్కువగా ఉండటం, వర్షం నీరు నిల్వ ఉండి లోతు తెలియకుండా ఉండటంతో గుంతలలో ద్విచక్రవాహనదారులు పడి ప్రమాదాల పాలవుతున్నారు. దీనిపై అధికారులు స్పందించి కనీసం మట్టి పోసైనా మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

లేబర్ కోడ్‌లను కేంద్రం రద్దు చేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రదీప్

జవహర్‌నగర్: కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు ప్రదీప్ అన్నారు. ఆదివారం నీలం రామచంద్రయ్యభవన్‌లో భారత కార్మిక సంఘాల సమాఖ్య మేడ్చల్–రంగారెడ్డి–హైదరాబాద్ జిల్లాల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. దీనికి వ్యతిరేకంగా జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, అనురాధ, కార్యదర్శి శివబాబు, నాయకులు యాదన్న, మల్లన్న, రామిరెడ్డి, ఇంద్రన్న, పద్మ, శ్రీశైలం, మణెమ్మ, మంగళ, రాములు, శ్రీనివాస్, రవీందర్, శివప్రసాద్, జయసుధ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



కీసర: నాగారం మున్సిపాలిటీలోని వివిధ కాలనీల్లో ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నాగారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ప్రకృతి వనం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, 14వ వార్డులోని సంతోష్‌నగర్, సూర్య ఎన్‌క్లేవ్ కాలనీవాసులు, 11వ వార్డులోని మధురానగర్ కాలనీవాసులు, గోధుమకుంట టీపీఎస్ కృష్ణానగర్ తదితర కాలనీవాసులు తమ కాలనీల్లో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని ఆయనకు వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మధురానగర్ కాలనీ అధ్యక్షులు నారాయణ, సంతోష్‌నగర్ కాలనీ అధ్యక్షుడు హనుమంతరావు, సూర్య ఎన్‌క్లేవ్ అధ్యక్షులు విఠల్, టీపీఎస్‌కాలనీ, ప్రకృతివనం కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులకు రేబిస్ టీకా



నాగారం పశు వైద్య కేంద్రంలో టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

కీసర: ప్రపంచ జునోసెస్ డేను పురస్కరించుకుని నాగారం ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో పశు వైద్యాధికారి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కె.బలిరాం ఆధ్వర్యంలో ఆదివారం కుక్కలకు ఉచితంగా యాంటీరేబిస్ నివారణ టీకా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెంపుడు జంతువుల ద్వారా రేబిస్ వ్యాధి వ్యాపిస్తుందన్నారు. తమ పెంపుడు జంతువులకు యాంటీ రేబిస్ నివారణ టీకా వేయాలని సూచించారు. జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ శివకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డు పనులను నిలిపేయాలి

అధికారుల వైఖరిపై ఎంపీ ఈటల ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

అల్వాల్: ప్రజల నిరసనలను ప్రజాప్రతినిధుల సూచనలను పరిగణలోకి తీసుకోకుండా జీహెచ్‌ఎంసీ అధికారులు హిందూ శ్మశానవాటిక స్థలంలో చెత్త డంపింగ్‌యార్డు నిర్మాణ పనులు చేపట్టడంపై ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మచ్చబొల్లారంలోని డంపింగ్‌యార్డు నిర్మాణ పనులను నిలిపేయాలని కోరుతూ కొంతకాలంగా స్థానికులు చేస్తున్న నిరసన శిబిరాన్ని ఆదివారం ఎంపీ ఈటల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారికి సంఘీభావం తెలిపారు. ప్రజలు చేస్తున్న ఆందోళనలను అధికారులు పట్టించుకోకపోవడంతో పాటు ఎంపీ, ఎమ్మెల్యేల సూచనలను సైతం లెక్కచేయడం లేదని ధ్వజమెత్తారు.

హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు : మాధవిలత

హిందూ శ్మశానవాటికకు దాతలు ఇచ్చిన స్థలాన్ని అధికారులు డంపింగ్‌యార్డుకు ఉపయోగించడంపై బీజేపీ సీనియర్ నాయకురాలు మాధవీలత ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ శ్మశానవాటిక స్థలాన్ని కాపాడుకోవడానికి పోరాటం చేయాల్సి రావడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణ పనులు నిలిపివేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, వీకె.మహేష్, ప్రసన్న కుమారి, వెంకటేష్, కరుణశ్రీ, గోపీ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

మల్లాపూర్: సీఎం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్లుగా కార్మికులకు కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు హమాలీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం మల్లాపూర్ అంబేడ్కర్ భవన్‌లో 9న జరగబోయే సమ్మెకు మద్దతు ఇవ్వాలని జీహెచ్‌ఎంసీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. సమ్మెకు సంపూర్ణ మద్దతును కార్మికులకు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ సుమారు 20 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఫ్లోర్ లెవల్ వేతనంగా రోజు రూ.176 చాలన్న జీవో తెచ్చి కార్మికులకు తీవ్ర అన్యాయానికి గురిచేస్తోందన్నారు. జూలై 9న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ మున్సిపల్ రంగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్, మల్లేష్ గోవర్ధన్‌రెడ్డి, నరసింహ, పద్మ, లక్ష్మి, శంకరమ్మ, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక మొహర్రం



ఎల్లంపేట్‌లో



కీసరలో ఆలం ఊరేగింపులో పాల్గొన్న ప్రజలు

మేడ్చల్: మేడ్చల్, ఎల్లంపేట్ మున్సిపాలిటీల్లో మొహర్రంను కులమతాలకు అతీతంగా నిర్వహించారు. ఆదివారం చావడిలో ప్రార్థనలు చేసి, అనంతరం పట్టణ, గ్రామాల వీధుల్లో ఊరేగించి నిమజ్జనం చేశారు. ఇమామ్ ఖాసీం అషుర్ఖానా కమిటీ ఆధ్వర్యంలో షర్బత్ పంపిణీతో పాటు మాజీ కౌన్సిలర్ మణికంత ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

కీసర: కర్బలా యుద్ధ మైదానంలో అసువులు బాసిన హజ్రత్ ఇమామ్ హుస్సేన్‌ను స్మరిస్తూ.. గత నెల 26 నుంచి షియా ముస్లింలు మొహర్రం సంతాప దినాలను పాటిస్తున్నారు. దీనిలో భాగంగా పదో మొహర్రం సందర్భంగా నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో ఆషుర్‌ఖానాలలో ప్రతిష్ఠించిన ఆలంలను ఊరేగింపు కార్యక్రమాలను ఆదివారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బీబీకా ఆలం, పెద్దలాల్‌షాబ్, చిన్నలాల్‌షాబ్ ఆలంల ఊరేగింపులో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలో మొహర్రం సందర్భంగా పీర్లను ఊరేగించారు. ఆదివారం పట్టణంలోని యంనంపేట్ చౌరస్తాలో మైనార్టీ నాయకుడు ఖయూమ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. బైపాస్ చౌరస్తాలో ఆర్టీసీ ప్రయాణికులకు పెరుగన్నం, తాగునీటిని అందజేశారు. రఫీయుద్దీన్, ఖలీల్, సమీ, మాసుమ్ బాబా, సోహెల్, ఫర్హాన్, నోమాన్, అర్మాన్, జహీర్, ముస్తాఫా, వాజిద్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్: ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్‌నేత నెమలి అనిల్‌కుమార్ అన్నారు. ఆదివారం బస్తీబాటలో భాగంగా ఓల్డ్ మల్లాపూర్ పఠాన్ బస్తీలో ఇంటింటికీ తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాలకు అందేలా ప్రజలను చైతన్యవంతం చేస్తుమన్నారు. మేడ్చల్ జిల్లా ఎస్సీసెల్ సలహాదారులు పీజీ సుదర్శన్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నేతలు బాలరాజ్‌గౌడ్, పంజాల శ్రీనివాస్, సురేష్‌గౌడ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు మహేష్‌నాయక్, అశోక్‌గౌడ్, జానీ, ఇంతియాజ్‌బేగం తదితరులున్నారు.

ప్రతి కాలనీలో కమ్యూనిటీ హాల్

ఉప్పల్: ఉప్పల్ డివిజన్ పద్మావతి కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను స్థానిక కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. డివిజన్‌లో ప్రతి కాలనీకి ఒక కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిటీ హాల్స్‌ను సంరక్షించుకునే బాధ్యత కాలనీ వాసులదేనన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అరవింద్, శ్రీనివాస్ తదితరులున్నారు.

బండచెరువు పరిరక్షణకు కృషి

మౌలాలి : కాలుష్యకాసారంగా మారిన బండ చెరువును పరిరక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పరిసర ప్రాంత కాలనీవాసులు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. బండచెరువు పరిరక్షణ జేఏసీ చైర్మన్ పెంటయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎన్‌బీహెచ్ కాలనీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై తీర్మానం చేశారు. బండచెరువు పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 60 కాలనీవాసులు దోమలు, దుర్గంధంతో తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారన్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నాయకులు ప్రభాకర్‌గౌడ్, విజయ్‌కుమార్, రమేష్, సలీమ్, రామ్మోహన్, గోపీనాథ్, శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల అభివృద్ధికి అంబేడ్కర్ నిరంతరం కృషి



ఘట్‌కేసర్: సబ్బండ వర్గాల అభివృద్ధికి అంబేడ్కర్ నిరంతరం కృషి చేశారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ప్రబుద్ధ భారత్ బాధ్యుడు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగం పేద, ధనిక, కుల, మత ప్రస్తావన లేకుండా దేశంలోని ప్రజలు అందరూ సమానమేనని బోధించిందన్నారు. అంబేడ్కర్ కృషితో భారతదేశం ప్రపంచంతో నేడు పోటీ పడుతుందన్నారు. దాసు, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నర్సింగ్‌రావు, నారాయణ, రాజేష్‌కుమార్, శ్రీకాంత్, వినోద్‌కుమార్, క్రాంతిగౌడ్, ఆంజనేయులు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం



పారాయణంలో సాయిదత్త పీఠాధిపతి రామనంద ప్రభూజీ తదితరులు

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలో రమాసహిత సత్యనారాయణస్వామి, షిర్డీ సాయిబాబా, పోచమ్మ ఆలయంలో ఆదివారం ×మనము – మన దేవాలయం× కార్యక్రమంలో భాగంగా తొలి ఏకాదశిని పురస్కరించుకుని రాజగోపాలనాయుడు భజనబృందం 24 గంటల అఖండ హనుమాన్ చాలీసా పారాయణాన్ని సాయిదత్త పీఠాధిపతి రామనంద ప్రభూజీ ప్రారంభించారు. దేవాలయ ప్రాధాన్యత, నామసప్తాహం, ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, దేవాలయ చైర్మన్ అన్నంరాజు శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు లావణ్య, బిజ్జ శ్రీనివాస్ దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం !



న్యూ మిర్జాలగూడ వద్ద కంచె లేకుండా రోడ్డు పక్కనే ట్రాన్స్‌ఫార్మర్

గౌతంనగర్: డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. న్యూ వెంకటేశ్వరనగర్, గౌతంనగర్, మిర్జాలగూడ సత్యనారాయణ కేఫ్, తదితర ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పిచ్చి మొక్కలు, కొమ్మలు పెరిగ ఉండటంతో వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఎత్తు తక్కువగా ఉండి చుట్టూ కంచె లేకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ కంచెను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

మేడ్చల్ జోన్ పరిధిలో బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆయన చిత్రపటానికి పలువురు ప్రజా ప్రతినిధులు నివాళులర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల సమన్యాయం కోసం బీజేఆర్ పోరాటం చేశారని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

– మేడ్చల్ జోన్ బృందం.



ఘట్‌కేసర్‌లో వజ్రేష్‌యాదవ్



జవహర్‌నగర్‌లో మాజీ మేయర్ కావ్య తదితరులు



మేడ్చల్‌లో..



చీర్యాలలో..